విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ | శనివారం 1 ఫిబ్రవరి 2025 | పేజీలు : 4 వెల : 2.00



## ఫిబ్రవరిలో భారీ సభ పెడతా

## రీఎంట్రీపై కెసిఆర్ సంచలన ప్రకటన



ఫిబ్రవరిలో భారీ బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్ పార్టీ కథ చూస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన ప్రకటన చేశారు. ఈ రోజు జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మీటింగ్ అన్ని ప్రాంతాల వారికి దగ్గరలో ఉండేలా ప్లాన్ చేస్తామన్నారు. నాలుగు రోజులు ఆగాలని తాను ఇన్ని రోజులు చూశానన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన కారణంగా భారీ బహిరంగ సభ పెట్టాలని పార్టీ నేతల నుంచి ప్రతిపాదనలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. దీంతో కేసీఆర్ రీ ఎంట్రీ ఆ సభ నుంచే ఉండనున్నట్లు తెలుస్తోంది. తాను కొడితే.. ఒట్టిగ కొట్టుడు అలవాటు లేదన్నారు. తెలంగాణ బాగు కోసం మళ్లీ మనమే కొట్లాడుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రాణం పోయినా సరే తెలంగాణ కోసం కొట్లాడుదామన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి తర్వాత భారీ ఎత్తున కేసీఆర్ ప్రజల్లోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మార్చిలో నిర్వహించే బడ్జెట్ సమావేశాలకు సైతం కేసీఆర్ హాజరుకానున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక ఎన్నికల్లోనూ కేసీఆర్ ప్రచారం చేసే ఛాన్స్ ఉంది.

## బడ్జెట్ 2025 నుంచి ప్రధాన అంచనాలు..




ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నుంచి పన్నుల మినహాయింపుపై అంచనాలు పెరిగాయి. బడ్జెట్‌కు ముందు అనేక ట్యాక్స్ ఎక్స్ పర్ట్స్,ట్యాక్స్ ఎడ్వయిజరీ సంస్థలు, పరిశ్రమలు యాజమాన్యాలు వేతన జీవులు, మధ్యతరగతి వారికి పన్ను రాయితీలను అందించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశాయి. బడ్జెట్ 2025 నుంచి టాప్ అంచనాల జాబితా మీకోసం. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ఖర్చుల కారణంగా మధ్యతరగతి, వేతన జీవులు బాగా ఒత్తిడికి గురవుతున్నారు. మధ్యతరగతి ప్రజలకు సరియైన పన్ను రాయితి ఇవ్వడం ద్వారా ఊరట కలిగించాలని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2025 లో మధ్యతరగతి ప్రజల మనోవేదనలకు తీర్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు ఆర్థిక నిపుణులు. పన్ను స్లాబ్‌ల సవరణ: ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 2.5 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచడం. 30శాతం పన్ను రేటు థ్రెషోల్డ్‌ను రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచడం వలన మధ్యతరగతి ప్రజలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుంది. స్టాండర్డ్ డిడక్షన్: జీతం పొందే వ్యక్తుల కోసం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ. 50వేల నుంచి రూ. 1 లక్షకు పెంచడం వల్ల పన్ను చెల్లింపుదారుల చేతిలో వినియోగ ఆదాయాన్ని ఉంచుతుంది. చైల్డ్ ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ బెనిఫిట్స్: పిల్లల విద్య ,ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కోసం అదనపు తగ్గింపులను అందించడం మధ్యతరగతి ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను నేరుగా పరిష్కరిస్తుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన 2047 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యం నెరవేరే అవకాశం ఉందని అంటున్నారు. పెద్ద జనాభా విభాగానికి ఆర్థిక రక్షణ ,సామాజిక భద్రత విస్తృతం చేయాలని చెబుతున్నారు. ఆ దిశగా బడ్జెట్ 2025 ఉంటుందంటున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ మినహాయింపు పరిమితి: కేంద్ర బడ్జెట్ 2025లో 80%ణ% రాయితీని పెంచడం.. పెరుగుతున్న ఆరోగ్య పరిరక్షణ, వైద్య ఖర్చుల క్రమంలో హెల్త్ ఇన్సూరెన్స్ పై రూ. 25వేల నుంచి 1లక్ష వరకు ఉన్న ప్రస్తుత రాయితీని రూ. 50వేల నుంచి రూ. 1.50 లక్షలకు పెంచుతారని అంచనా. రూ. 4 లక్షలకు హోమ్ లోన్ మినహాయింపు హౌసింగ్ మార్కెట్ ప్రస్తుత స్థితిని పరిగణనలోకి తీసుకునే ముఖ్యమైన నిబంధనలు సమీక్షించి సవరణలు చేయడం రాబోయే బడ్జెట్ దృష్టి పెట్టాలని డిమాండ్లు వస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో హౌజింగ్ లోన్ వడ్డీకి ఉన్న ఆదాయం పన్ను మినహాయింపు రూ. 2లక్షల నుంచి రూ. 4లక్షలకు పెంచితే మధ్యతరగతి, వేతన జీవులపై భారం తగ్గుతుందనిఅంటున్నారు.

## తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం

### రన్నింగ్ లో ఆర్టీసీ బస్సు టైర్ పగలడంతో..!



తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రన్నింగ్ లో ఆర్టీసీ బస్సు టైర్ పగిలిపోయింది. దీంతో బస్సు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో పలువురి ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తోంది. ప్రమాదం గమనించి స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను కష్టం మీద బయటకు తీసుకువచ్చారు. గాయాలపాలైన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామ పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ సర్కారు ఫోకస్...





గ్రామ పంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ సర్కారు సై అంటోంది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కసరత్తు చేస్తూనే, ఎన్నికలకు వెళ్లేందుకు కార్యాచరణ రూపొందించుకుంటోంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఓకే చెబితే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. పరిణామాలను బట్టి పిబ్రవరి రెండో వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ, వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను సిద్ధంచేసేందుకు షెడ్యూల్ విడుదల చేయడం గమనార్హం. నిరుడు 86 గ్రామ పంచాయతీలను సమీప కార్పొరేషన్‌లలో, మునిసిపాలిటీల్లో విలీనం చేశారు. ఇందులో కొన్నింటిని కొత్త మునిసిపాలిటీలుగా ప్రకటించారు. ఈ మేరకు పంచాయతీ ఓటర్ల జాబితాలో నుంచి ఆయా గ్రామాల ఓటరు లిస్టులను తొలగించనున్నారు. ఆ తర్వాత పంచాయతీ ఓటర్ల తుదిజాబితాను ప్రకటిస్తారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్‌కుమార్ గురువారం ఆదేశాలు జారీచేశారు. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటరు జాబితాను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశాల్లో సూచించారు. అనుబంధ ఓటరు జాబితాను ఫిబ్రవరి 3వ తేదీలోగా ప్రకటించాలని సూచించారు. వీటిపై అభ్యంతరాలను స్వీకరించి, పరిశీలించాలని ఆదేశించారు. ఫిబ్రవరి 4న ఎంపీడీవో మండల స్థాయిలో రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించాలని, ఫిబ్రవరి 6న అనుబంధ ఓటరు తుదిజాబితాను ప్రకటించాలని సూచించారు. వీటితో పాటుగా గతంలో గ్రామ పంచాయతీల ఓటరు జాబితాను ప్రకటించిన సమయంలో వివిధ కారణాలతో 64 గ్రామ పంచాయతీల్లో రూపొందించలేదు. ఈ నేపథ్యంలో వాటి తుదిఓటరు జాబితాను తయారుచేయాలని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఈనెల 3న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించాలని, దీనికి తాజాగా ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటరుజాబితాను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. 4న మండలస్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని, 5వ తేదీకల్లా అభ్యంతరాలను స్వీకరించాని, 6న వాటిని పరిష్కరించాలని, 7న తుది ఓటరుజాబితాను 64 గ్రామాలు సహా అన్ని పంచాయితీలకు 7న ప్రకటించాలని వెల్లడించారు. ప్రతి మండలానికి కనీసం ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేవిధంగా ప్రభుత్వం చట్టంలో మార్పులు తీసుకొచ్చింది. ఇందుకు అనుగుణంగా ప్రతి మండలంలో కనీసం ఐదు ఎంపీటీసీలు ఉండే విధంగా విభజన చేయాలని ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. గురువారమే ఈ ప్రక్రియను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఫిబ్రవరి 3వ తేదీ కల్లా ఎంపీటీసీ స్థానాల విభజన ప్రక్రియ పూర్తిచేయాలని సూచించడంతో పంచాయతీ విభాగాలు, మండల అభివృద్ధి అధికారులు తమ పరిధిలోని గ్రామాలకు సంబంధించి ఎంపీటీసీ స్థానాల వివరాలను సిద్ధంచేశారు. శుక్రవారం వరకు అభ్యంతరాలను స్వీకరించాలని, ఫిబ్రవరి 2 వరకు అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించాలని, 3న తుది ఎంపీటీసీ పరిధి జాబితాను ప్రకటించాలని పీఆర్ కార్యదర్శి ఆదేశించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## జయలలిత ఆస్తులు మొత్తం తమిళనాడుకే

### ఆమె ఆస్తుల విలువ ఎంతో తెలుసా



దివంగత ముఖ్యమంత్రి జె. జయలలిత ఆస్తిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 14,15వ తేదీల్లో వాటిని అప్పగించాలని ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి హెచ్‌వి మోహన్ అధికారులను ఆదేశించారు. జయలలితకు చెందిన 1562 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలు, 27కిలోల బంగారం, వజ్రాభరణాలు, 10వేలకు పైగా చీరలు, 750కి పైగా జతల చెప్పుల, గడియారాలు, ఇతర వస్తువులను కర్నాటక ప్రభుత్వం అప్పగించనుంది. ఈ ఆస్తులు, వస్తువులు తమకు చెందాలంటూ జయలలిత వారసులుగా చెబుతున్న జె. దీపక్, జె. దీప వేసుకున్న అర్జీని ఇటీవలే కర్నాటక హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. సుమారు పదేళ్ల క్రితం తమిళనాడు సర్కార్ స్వాధీనం చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువ రూ. 913 కోట్లు అని పేర్కొంది. ప్రస్తుతం వాటి మార్కెట్ విలువ రూ. 4000కోట్లకు పైగా ఉండవచ్చని అంచనా.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు



**నిజాంపేట్,జనవరి31(మనవార్త ప్రతినిధి రాజు)**
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తామని అధికారమే లక్ష్యంగా బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లో మాత్రంప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల జాబితాలో నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారుల పేర్లు మాత్రం ఉండడం లేదని నిజం పేట కార్పొరేషన్ సంబంధించిన ప్రజలు భారతీయ జనతా పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగింది డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డులు, వితంతువు పెన్షన్ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో స్థానికంగా ఉన్నటువంటి రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు వారు అనుకున్న వర్గానికి సంబంధించిన వారి ఆధ్వర్యంలో పనిచేసే నాయకుల కుటుంబ సభ్యులకు మాత్రమే ఇస్తున్నారని మొన్న వివిధ కాలనీలో జరిగిన వార్డు సభలలో వారికి సంబంధించిన డాక్యుమెంట్లు మాత్రమే వెరిఫికేషన్ చేశారని వెరిఫికేషన్ పేరిట నిజమైన లబ్ధిదారుని పక్కకు పెడుతున్నారని అర్హులైన నిజమైన లబ్ధిదారుడికి సంబంధించి ఎన్నిసార్లు అప్లై చేసుకున్న గత ప్రభుత్వం అవలంబించిన ధోరణిని ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ప్రజలు వాపోతున్నారు కావున నిజాంపేట్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పైన విజిలెన్స్ విచారణ జరిపి అసలైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే రాబోయే రోజుల్లో అర్హులైన లబ్ధిదారులకి డబుల్ బెడ్ రూమ్ అందించడం కొరకు న్యాయపోరాటం చేస్తామని భారతీయ జనతా పార్టీ తరపున నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు.

# యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు



**నిజాంపేట్ జనవరి31 (మనవార్త ప్రతినిధి రాజు)**
అక్రమ కట్టడాలు నిబంధనలకు విరుద్ధంగా అధికారుల కనుసన్నల్లోనే విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆదాయానికి భారీగా గండి కొడుతూ అధికారులు తమ విధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టాలని నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలను అడ్డుకట్ట వేయాలని పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్న సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదని సర్వత్రా విమర్శలు వినబడుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు పలుమార్లు మొట్టికాయలు వేస్తున్న, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనుమతి లేని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. వివరాల్లోకి వెళితే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ బి వి ర్ ఐ టి కాలేజ్ ఎదురుగా రోడ్ నెంబర్ 13 లో అనుమతులకు మించి అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలను పక్కన పెడుతూ మాకేం పోయిందిలే అన్నట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. ఇకనైనా టౌన్ ప్లాన్ అధికారులు అట్టి అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వాళ్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలకు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 31 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపులో భాగంగా భద్రత మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు లో భాగంగా శుక్రవారం రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు విధిగా ధరించాలని, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ ఫోన్ లో మాట్లాడటం నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలకు గురి అవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని ఆయన చెప్పారు. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని దాని ద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్ కాపాడుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ర్యాలీలో రవాణా పోలీస్ శాఖ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ మీదుగా ముర్రేడు వాగు బ్రిడ్జి వద్ద నుంచి తిరిగి రైల్వే స్టేషన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సిక్స్ బెటాలియన్ సీఐ బ్రహ్మం,మోటార్ వెహికల్ అధికారులు మనోహర్, భీమ్ సింగ్, వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆర్టిసి బస్సు పొలంలోకి దూసుకెళ్లింది



**గంభీరావుపేట జనవరి 31 మన వార్త ప్రతినిధి**
మెరుగైన వైద్యం అందించాలికలెక్టర్ సందీప్ కుమార్ ఝాక్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరిసిల్లకి వస్తుండగా , గోరంటాల బ్రిడ్జి మూలం వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు కాగా, సిరిసిల్ల లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి( జీజీహెచ్) కు తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు

# కాళేశ్వరం ప్రాజెక్టు నిలబడలే.. కూలిపోయింది



**-కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ అలానే ఉన్నాయి..**
**-మీ హయాంలో లక్షన్నర కోట్లు ప్రజాధనం దుర్వినియోగం..**
**-భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గోదావరి కృష్ణ జలాలపై కాంగ్రెస్ పార్టీపై టిఆర్ఎస్ పార్టీ కవిత చేసిన ఆరోపణలకు ఎంపీ చామల కిరణ్ కౌంటర్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ "మా కాళేశ్వరం ప్రాజెక్టు మగధీరుల నిలబడింది" అన్నట్లుగా ఆమె చెబుతున్నారని విని ఆశ్చర్యపోయాను. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. ఘోష్ కమిటీ విచారణ కమిటీ సమక్షంలో ఇంజనీర్లు , కన్స్ట్రక్షన్ కంపెనీలు కూలిపోవడానికి వాస్తవాలు చెప్పిన విషయం మీరే తెలుసుకోవాలి. 1945నుండి 2004 వరకు గోదావరి జలాలపై కాంగ్రెస్ కట్టిన ఏ ప్రాజెక్టు కూడా శ్రీరామ్ సాగర్ , ఎల్లంపల్లి , దేవాదుల నిజాంసాగర్ ప్రాజెక్టులు ఏవి కూడా కూలిపోలేదు కానీ , మీ హయాంలో లక్షన్నర కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కూలింది..? ఫామ్ హౌస్ లో పడుకుని గీయడం వల్లనే ప్రాజెక్టు కూలిపోయింది. రాజకీయం చేయడం ఒకటే కాదు , వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు చెప్పడం ముఖ్యమన్నారు. "పోతిరెడ్డి ప్రాజెక్టులో రోజుకు రెండు టీఎంసీల నీళ్లు జగన్ రెడ్డి తీసుకు పోతున్నప్పుడు మీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. అదే తరహాలో పోతిరెడ్డి ప్రాజెక్టు నలభై వేల క్యూసెక్కుల నుంచి 90 వేల క్యూసెక్కుల వరకు పెరిగింది" అని చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాయలసీమను రత్నాలసిమా చేయాలని చెబుతూ రోజా గారి ఇంటికి వెళ్లి చాపల పులుసు తిన్నది నిజం కాదా. తెలంగాణ ప్రజల చెవిలో పువ్వు పెట్టే ప్రయత్నాలు చేయవద్దు" అని అన్నారు. అపెక్స్ కౌన్సెలింగ్ మీటింగ్ లో పోతిరెడ్డి ప్రాజెక్టు పై పాల్గొనడంలో చేతకాలేదు. మీటింగ్‌కు వెళ్లి మనకు రావాల్సిన వాటాను ఆలోచించలేదనే అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలపై డైవర్షన్ పాలిటిక్స్ చేయవద్దు. కాంగ్రెస్ పార్టీకి సిద్ధ శుద్ధి ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. కృష్ణ గోదావరి జిల్లాల్లో రైతులకు లబ్ధి చేకూర్చడంలో మా పార్టీ సామర్థ్యం ఉంటుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

# మల్లారెడ్డిపేట వాసుకి ఇంగ్లీష్ లో డాక్టరేట్



**గంభీరావుపేట జనవరి 31 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలం మల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన పత్తెం సత్యనారాయణ ఇంగ్లీష్ యాజ్ ఎ గ్లోబల్ లింగ్వా ఫ్రాంకా: లాంగ్వేజ్ టీచింగ్ అండ్ ఇంటర్‌కల్చరల్ కమ్యునికేషన్ కోసం చిక్కులను అన్వేషించడం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను రాజస్థాన్ కు చెందిన సన్ రైజ్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది.పత్తెం సత్యనారాయణ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రాజ్ గోపాల్ సింగ్ చౌహాన్ పర్యవేక్షణలో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ సాధించారు. .పత్తెం సత్యనారాయణ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఇంగ్లీష్ అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈసందర్భంగా పత్తెం సత్యనారాయణ ను మల్లారెడ్డిపేట గ్రామస్తులు అభినందించారు.

## పులిహోర లడ్డు టెండర్ రద్దు చేయాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్



**జనవరి 31 మన వార్త ప్రతినిధి**
కాంగ్రెస్ నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ రమేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్లిన స్థానిక రిపోర్టర్స్ నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఊరుకొండ పేట.నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ గతంలో కూడా ఇలాంటి తప్పులు జరిగినాయి దానికి అప్పుడున్న పాలకమండలి సభ్యులు అందరూ కలిసి టెండర్ యజమాలను ఈఓ ఆఫీస్ కి పిలిచి మాట్లాడేది జరిగింది. తర్వాత అలాంటి మళ్లీ తప్పులు రాకుండా చూసుకున్నారు. దేవాలయంలో దగ్గర లడ్డు పులిహోర టెండర్ యజమానుడు రేషన్ బియ్యంతో పులిహోర తయారీ భక్తులను మోసం చేస్తున్న టెండర్ యజమానుడు పైన చాలామంది భక్తులు నాకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడం చెప్పడం జరిగింది . రేషన్ బియ్యం పులిహోర లడ్డులు వాసన వస్తుందని భక్తులు తెలిపారు రేషన్ బియ్యం తో పులిహోర చేస్తూ ప్రజలను భక్తులను మోసం చేస్తున్న టెండర్ ను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ తెలిపారు. ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి.ఈవో సత్య చంద్ర రెడ్డి.ఎండోమెంట్ అధికారులు వెంబడి స్పందించి దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**-రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి..**
**-భువనగిరిలో రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు ర్యాలీ..**
**-రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి యువతకు పిలుపునిచ్చిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి / 31 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రోడ్డు భద్రతా నియమాలు పాటించి , రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి వీరా రెడ్డి , జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ , ఏ సి పి ప్రభాకర్ రెడ్డి , జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్ , కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరింప జేస్తున్నాయాన్ని , సింగిల్ రోడ్డు డబుల్ రోడ్డుగా , డబుల్ ను ఫోర్ లైన్ గా , ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యంమే అని ఆయన తెలిపారు. వాహనాలు వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా , నిబంధనలు పాటిస్తూ నడపక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోడ్లు ఎంత పెద్దగా ఉన్నా డ్రైవింగ్ లో క్రమశిక్షణ లేకపోతే యాక్సిడెంట్ లు , ఫేస్ బుక్ , ఇంస్టాగ్రామ్ , ట్విట్టర్లు లు చూస్తూ ఏకాగ్రత లేక యాక్సిడెంట్ లకు గురవు తున్నారన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఒక వ్యక్తికి సంబందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుంది.. అది పూడ్చలేని బాధ , కష్టం అని పేర్కొన్నారు. విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వివిధ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాలలకు , ఇప్పటి వరకు ఎలాంటి యాక్సిడెంట్లు చేయకుండా ఆర్టీసీలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ లకి సర్టిఫికెట్ల ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , ట్రాఫిక్ సిఐ మధుసూదన్ , రెడ్ క్రాస్ చైర్మన్ పురుషోత్తం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉడ్-బాల్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్ల విజయ ప్రభంజనాలు

**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్, భాస్కర్ చారి,జనవరి 31, మనవార్త.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అవుట్-డోర్ స్టేడియంలో జరిగిన 2వ సౌత్ జోన్ సబ్ - జూనియర్, జూనియర్, సీనియర్ ఉడ్ బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న క్రీడాకారులు సీనియర్ సింగిల్ బారుల విభాగంలో ఫణి కుమార్ ఫైనల్ లో తమిళనాడు రాష్ట్రం జట్టు %ఎ/స% తెలంగాణ రాష్ట్ర%శీ% జట్లు హోరా హోరీగా పోరాడి తెలంగాణ రాష్ట్రం జట్టు రెండవ స్థానం వెండి పతాకాన్ని కైవసం చేసుకుంది. మరో సీనియర్ సింగిల్ బాలుర విభాగంలో అవినాష్ సెమీ ఫైనల్లో పాండిచ్చేరి రాష్ట్రం జట్టు %ఎ/స% తెలంగాణ రాష్ట్రం జట్టు పోరాడి మూడవ స్థానం,రజత పతాకాన్ని సాధించింది. అలాగే సబ్ జూనియర్ బాలురు గ్రూప్ విభాగంలో, విష్ణు,జశ్వంత్, శశివర్ధన్, విగ్నేష్ కుమార్,లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జట్టు సరే తెలంగాణ రాష్ట్ర జట్లు హోరా హోరీగా పోరాడి తెలంగాణ రాష్ట్ర జట్టు మొదటి స్థానం, బంగారు పతాకాన్ని సాధించింది. అలాగే జూనియర్ - గ్రూప్ బాలుర - విభాగంలో కార్తీక్,తానేష్, డి. విజయ్ కుమార్,లు ఫైనల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తెలంగాణ రాష్ట్ర జట్లు తలపడగ తెలంగాణ రాష్ట్ర జట్టు రెండవ స్థానం,వెండి పతకాన్ని కైవసం చేసుకుంది.2వ సౌత్ జోన్ ఉడ్-బాల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో తెలంగాణ రాష్ట్రనికి బంగారు, వెండి, రజత,పతాకాలను సాధించిన తెలంగాణ రాష్ట్ర జట్ల క్రీడాకారులను,ఉడ్ - బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కె. ఆదర్శ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉడ్- బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.రహమత్ క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్. ఫణి,నవీన్,అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండ మండలంలో గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా



**జనవరి 31 మన వార్తా ప్రతినిధి**

వెల్దండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న జయంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పీడిత ప్రజల కోసం చేసిన పోరాటాన్ని,ఉద్యమాన్ని,ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్దర్ అభిమానులు జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి, రాములు,తిరుపతి, సుదర్శన్, ఆనంద్,సుధాకర్,ప్రవీణ్ ప్రశాంత్, జగదీష్, రంగయ్య, కృష్ణయ్య,పవన్ మరియు గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు కేశమల బిక్షపతి,జక్క గోపాల్, కోటేగారి శేఖర్, భోజయ్య. రజితక్క. వెంకటయ్య. సువర్ణ లు పాల్గొన్నారులి

## మెరుగైన వైద్యం అందించాలి...




**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**-క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్...**

**రాజన్న సిరిసిల్ల, జనవరి -31 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం గోరంటల గ్రామ శివారులో కామారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు సిరిసిల్లకి వస్తుండగా , గోరంటాల బ్రిడ్జి మూలం వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలై ఎదురుగా ఉన్న పొలంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు కాగా, సిరిసిల్ల లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి( జీజీహెచ్) కు తరలించారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**తంగళ్లపల్లి, జనవరి- 31( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది, వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా, మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు.విద్యార్థులకు బోధనస్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు. విద్యార్థులకు మ్యాథ్స్ ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులను ఉత్తేజ పరిచారు.పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా వివరించాలని పేర్కొన్నారు.

## గద్దర్ 77 జయంతి వేడుకలు



**గంభీరావుపేట జనవరి 31 మనవార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో జై తెలంగాణ మాల మహానాడు రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ జాతీయ మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివా శ్రీనివాస్ కుమార్ హాజరై మాట్లాడారు ఈరోజు హైదరాబాదులో రవీంద్రభారతిలో అధికారికంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిపించడం చాలా సంతోషంగా ఉందని మాట్లాడారు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి న ఘనతకు అతను ప్రకృతి కాకుండా బడుగు బలహీన వర్గాల కోసం అజ్ఞాతములకు వెళ్లిన అతనికలను మట్టి రూపముల నుండి తీసిన ఘనత ఆయన పాటనే కావచ్చు మాటనే కావచ్చు ఒక పృధ్వి అగ్ని లాంటిది అప్పటికప్పుడు అల్లికను చేసి 1969 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమాన్ని అతడు గొంగడి భుజాన వేసుకొని నడిపిన వ్యక్తి తూటాలు దిగిన కూడా తెలంగాణ ఉద్యమాన్ని గుండెలకు హత్తుకొని అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి అతని గొంగడి కాకుండా అతని రుమాలను ఆకాశంలో ఎగిరేస్తూ అతుక్కుని అమరుల రూపాన్ని కన్నీటి గాధలను చిన్న పిల్లవాడిలా అమరుల తూటాలకు బలహీన రూపం చూపిస్తూ అందరు అనుకుంటారు అరుమాళ్లో చంటి పిల్లను తల్లి రూపం అమరుల రూపం చూపిస్తూ ఆ కంటం నుండి పాటగా అల్లిన వ్యక్తి గద్దర్ అన్న 27 నాడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రమంత్రి ఓదల ఉండి గద్దర్ పై అనుచిత వాక్యాలు చేయడంపై మేధావి వర్గం తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా ఖండిస్తుంది విమర్శలు వెనక్కు తీసుకోకపోతే యావత్ తెలంగాణ ప్రజానికం నిన్ను బొంద పెట్టేంత వరకు సిద్ధంగా ఉంది ఖబర్దార్ బండి సంజయ్ జయంతి కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఉద్యమాభి వందనాలు తెలియజేస్తూ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగదండి స్వామి నల్ల రాజకుమార్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడ బోయిన ప్రభాకర్ పట్టణ అధ్యక్షులు జంగా రాకేష్ బి దోసల శంకర్ గడ్డి హరీష్ మరాఠి బూదయ్య ఎగదండి రామస్వామి లక్కం నాంపల్లి మద్దెల శ్రీనివాస్ శనిగారపు సుధాకర్ దుబాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్



**నిజాంపేట్, జనవరి 31 (వార్త ప్రతినిధి రాజు)**

అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక పథకం అందాలని బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకి ప్రతి ఒక్కరికి అందాలని అలాగే మున్సిపల్,రెవిన్యూ అధికారులు అందించే విధంగా వారు చూడాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రజా పాలనలో ప్రకటించిన లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని ఇళ్ళు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్ల పథకం లో పేరు వచ్చిందని, ఇళ్ళు లేని పేద ప్రజల పేరు లిస్టులో రాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. కనుక వెంటనే అర్హులైన పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలని లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని మున్సిపల్ తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ....



**గంభీరావుపేట జనవరి 31 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీగా సీఎం సహాయ నిధుల కోసం అర్జీ పెట్టుకొని అర్హులైన ప్రతి ఇంటి వద్దకు ర్యాలీగా వెళ్లి సీఎం సహాయ నిధుల ద్వారా 15 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయల (5,00,000/-)చెక్కులు పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో నిరుపేదలకు వెన్నుదన్నుగా ఉంటూ విద్య వైద్యం పట్ల పెద్దపీట వేస్తూ నిరుపేదలకు అండదండగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వారన్నారు,సహాయనిధులకు సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రజాపాలనకు మరియు సహకరించిన పార్టీ పెద్దలకు ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,ఇట్టి కార్యక్రమానికి హమీద్ తొ పాటు పార్టీ సోషల్ మీడియా గౌరిశంకర్, ఏ యం సి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు జంగం రాజులు అక్క పెల్లి బాలయ్య, యువ నాయకుడు దేశెట్టి రాజశేఖర్, బంగ్లా రాజు గౌడ్, యండి యాదుల్లా కొక్కు రాజం, ప్రసాద్ రావు, లక్కం నాంపల్లి, రాజేశ్వర రావు, గుడికాడి బాలయ్య, మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ లో వైష్ణవి ఎంటర్ప్రైజెస్ ప్రారంభం...



**గజ్వేల్ జనవరి 31, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డులో దర్శిని హోటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ అండ్ హోమ్ నీడ్స్ షాప్ శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రోప్రైటర్ విష్ణు మాట్లాడుతూ వైష్ణవి ఎంటర్ప్రైజెస్ మా వద్ద అన్ని రకాల ఎలక్ట్రానిక్ అండ్ హోం నీడ్స్ అతి తక్కువ ధరలో నాణ్యమైన వస్తువులు లభించును,వినియోగదారుల సంతృప్తి మా సంతృప్తి అని లాభాపేక్ష లేకుండా సరసమైన ధరలకు అన్ని రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మబడును అని, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని ఒక్కసారి,షాప్ కు వచ్చి మీకు నచ్చిన వస్తువులు తక్కువ ధరలో తీసుకొని సంతోషంగా ఉండాలని కోరుకుంటూ, ఈ అవకాశాన్ని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరస్పరంగా మనోభావాలను గౌరవించుకోవాలి



**-అగ్రహారంలో జరిగిన ఘటన దురదృష్టకరం..**

**వేములవాడ జనవరి 31 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ప్రజాస్వామ్య దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం విలువలను కాపాడుతూ పరస్పరంగా మనోభావాలను గౌరవించుకుంటూ సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ముస్లిం పట్టణ కమిటీ అధ్యక్షులు అక్రమ్ పాషా అన్నారు. వేములవాడ పట్టణంలోని మహమ్మదీయ మసీదులో శుక్రవారం పట్టణ కమిటీ ముఖ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అగ్రహారం ఆలయ%శీ% వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమనీ, అట్టి ఘటనను పట్టణ ముస్లిం కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మందిరం, మసీదు, చర్చి లాంటి ప్రార్థన మందిరాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందన్నారు. కుల మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్ పాషా, మాజీ అధ్యక్షులు అంజద్ పాషా, మహమ్మద్ బషీర్, అబ్దుల్ రహ్మాన్, రషీర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు




**-భక్తిశ్రద్ధలతో వానవి మాతకు అభిషేకం...**

**గజ్వేల్ జనవరి 31(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యపుకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ వాసవి మహిళా క్లబ్ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం, భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు, మహిళలు ఏకరూప వస్త్రధారణతో ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా పూజించారు వాసవి మాత కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని ఆర్యవైశ్య నాయకులు అమ్మవారిని వేడుకున్నామని అన్నారు అనంతరం పురోహితులు శంకర్ పంతులు ఇటీవల గజ్వేల్ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు ఆధ్వర్యంలో చిరు సన్మానం చేసి శంకర్ పంతులకు అభినందనలు తెలిపారు ప్రతినిత్యం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహిస్తు అందరి ప్రేమ అభిమానాలను పొందారని అన్నారు, వారికి వారి కుటుంబానికి ముక్కోటి దేవతల కరుణాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, యువకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## టి. జి.ఎస్. ఆర్. టి. సి డ్రైవర్ సుదర్శన్ పదవీ విరమణ



**హసన్ పర్తి జనవరి 31(మనవార్త ప్రతినిధి):** గత 27 సంవత్సరాలుగా టి. జి.ఎస్. ఆర్. టి సి లో కల్వచర్ల. సుదర్శన్ డ్రైవర్ గా,బస్సు చైర్మన్ గా సేవలందించి పదవి విరమణ చెందినారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామం టి. జి.ఎస్. ఆర్. టి. సి సంస్థలో డ్రైవర్ గా, బస్ చైర్మన్ గా 27 సంవత్సరములు సేవలందించిన కల్వచర్ల. సుదర్శన్ కు వరంగల్ డిఎం వంగాల. మోహన్ రావు వరంగల్ డిపోలో శుక్రవారం పదవి విరమణ కార్యక్రమమును ఘనంగా నిర్వహించినారు.పదవి విరమణ కార్యక్రమానికి గౌరవ వరంగల్ వన్ డిపో డిఎం వంగాల. మోహనరావు పదవి విరమణ చెందిన కల్వచర్ల సుదర్శన్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డి ఎం మోహన్ రావుమాట్లాడుతూ సుదర్శన్ 27 సంవత్సరాలుగా డ్రైవర్ గా, బస్ చైర్మన్ గా విశిష్టమైన సేవలు అందిస్తూ తన తోటి ఉద్యోగులతో పాటు పై ఆఫీసర్లతో మంచి స్నేహభావంతో ఉండేవారని, 27 సంవత్సరములుగా ఎలాంటి రిమార్కు లేకుండా సర్వీసును పూర్తి చేసినందుకు ప్రత్యేకంగా అభినందించినారు. అలాగేప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని అన్నారు.సుదర్శన్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చెందిన నేను కార్మికులకు ఎల్లప్పుడూ నా నుండి ఎలాంటి సహాయసహకారాలు చేస్తానని,27 సంవత్సరములుగా నాకు సహకరించిన తన తోటి ఉద్యోగులకు, పై ఆఫీసర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ వన్ డిపో డిఎం వంగాల. మోహన్ రావు, కార్మికులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఎల్లాపూర్ గ్రామ మిత్రులు పాల్గొన్నారు.

## సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి



**-ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు..**

**వాజేడు జనవరి 31 మనవార్త** విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (ఎఫ్.పి.ఎస్.టి) ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జరిగిన భౌతిక రసాయన శాస్త్ర పరీక్షల్లో బహుమతులు పొందిన విద్యార్థులను వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనందరావు లు అభినందించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిజ జీవితంలో సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వెంకటేశ్వరరావు అన్నారు.ప్రధానోపాధ్యాయులు ఆనందరావు మాట్లాడుతూ రాబోయే కాలమంతా శాస్త్ర సాంకేతికథ పైనే ఆధారపడి ఉంటుందని అందుకనే విద్యార్థులు ఇప్పటినుంచే సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు తెలియజేశారు గతంలో పరీక్షలు అంటే పెన్ను పేపర్ విధానం ఉండేదని ప్రస్తుతం ఆన్లైన్ ద్వారానే పరీక్షలు జరుగుతున్నాయని ఆన్లైన్ విధానానికి విద్యార్థులు జంకకుండా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. ఆన్లైన్లో పరీక్ష నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ పరీక్షల్లో ప్రధమ బహుమతి రుద్ర రోషిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం, ద్వితీయ బహుమతి జి. దీప్తిక ఎ జీ హెచ్ఎస్ పెద్ద గొల్లగూడెం, తృతీయ బహుమతి ఏ. ఐశ్వర్య కేజీబీవీ వాజేడు లను మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో స్వరూప్ సింగ్, ఆనంద్, రవి కుమార్, కుమార్ బాబు, రాజేష్, రోజారాణి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, నర్సింగరావు, ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలి



**-ఫిబ్రవరి, మార్చి ,ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి...**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు జనవరి 31 మనవార్త** ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సప్లై పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ వాటర్ సప్లై గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు.గత సంవత్సరం అనుభవంలో దృష్టి లో పెట్టుకొని వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు, లోకల్ బోర్వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో కే సురేష్ మిషన్ భగీరథ సి ఈ వరంగల్, మల్లేశం ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు ఏఈలు,9 మండలాల ఎంపీడీవోలు, ఎంపీలు, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ వ్యాఖ్యలు ఆదివాసి గిరిజన సమాజానికి అవమానం

**జనవరి 31 మన వార్త ప్రతినిధి**



భారత రాష్ట్రపతి రాజ్యాంగబద్ధంగా అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తిపై ద్రౌపతి ని ఓల్డ్ పూర్ లేడీ అని అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి బిజెపి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ నాయక్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి కూడా గిరిజన ఆదివాసి వ్యతిరేక పార్టీ అని గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి మొదటినుంచి కూడా ఇష్టం లేదుభారత మొదటి మహిళా ఒక రాష్ట్ర బతికి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు రాష్ట్రపతి ఎలక్షన్స్ లో కూడా ఒక ఆదివాసి మహిళ పోటీ చేసినప్పుడు ఓడిపోతాం అని తెలిసి కూడా పోటీలో దింపి ఆదివాసి సమాజానికి అవమానించడం జరిగింది ఒక గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉండడం కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీకి ఇష్టం లేదు వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తా ఉన్నది.

## ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్



**-జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం...**

**-పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికృష్ణ....**

**-జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేత...**

**ములుగు జనవరి 31 మనవార్త** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆవిష్కరించారు.ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమని అయన అన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) సంస్థ చేస్తున్న కార్యక్రమాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకొని అభినందించారు. సామాజిక సేవలు అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) శ్రీనివాసులకు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, గోగులమూడి హరికృష్ణ, స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, జిల్లా అధికార ప్రతినిధి కట్టయ్య యాదవ్, మల్లంపల్లి, ములుగు వెంకటాపూర్, గోవిందరావుపేట, కన్నాయిగూడెం మండలాల అధ్యక్షులు గట్ల రవి, రాము, ఎనబోతుల రాజు, కొండి రమేష్, చునార్కని శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, ములుగు మండల ఉపాధ్యక్షులు బుద్దే మల్లయ్య, వెంకటాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వెలిశోజు లతా ప్రేమ్ సాగర్, ములుగు పట్టణ ప్రధాన కార్యదర్శి బలుగూరి జనార్ధన్ తదితరులు పాల్గొని జిల్లా కేంద్రంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేదల పెన్నిధిగా ప్రజా సేవలో నిమగ్నమైన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ములుగు జనవరి 31 మనవార్త** బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో గత బుధవారం రోజు జరిగిన ఉచిత కంటి శిబిరం బిపి షుగర్ కంటి వైద్య శిబిరానికి దాదాపు 370 మంది పైగా ఓపి చూపించుకోగా 74 మంది కంటి సమస్యతో బాధపడుతున్నారని డాక్టర్లు గుర్తించగా వారిని బుధవారం రోజున హైదరాబాద్లోని గల శంకర ఆసుపత్రికి తరలించగా వారికి గురువారం రోజున ఉచితముగా కంటి ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగింది.వారిని శుక్రవారం రోజున హైదరాబాదు నుండి క్షేమముగా ములుగు నియోజకవర్గ కొత్తగూడ మండలం యందు సురక్షితంగా చేర్చడం జరిగింది.వారితోపాటు బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న బస్సు ప్రయాణము చేసి వారి ఆపరేషన్ గురించి మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకొని ఉచిత కంటి ఆపరేషన్ తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆపరేషన్ చేయించుకున్న వారికి వివరిస్తూ కొత్తగూడ మండలంలో సురక్షితంగా వారి వారి ఇంటికి పంపించడం జరిగింది.భూక్య జంపన్న మాట్లాడుతూ పేదలకు పెద్దలకు నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ చేయడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చి, అలాగే ఈ పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండేలా కోరుకుంటున్నానని అన్నారు. తదుపరి క్యాంపు కొత్తగూడ మండలం,గంగారం మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలియజేశారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి



**-ఆకనపల్లి నరేష్...**

**జమ్మికుంట, జనవరి 31( మన వార్త ప్రతినిధి):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఆకనపల్లి నరేష్ డిమాండ్ చేశారు.ప్రైవేట్ యాజమాన్యం స్కూల్ బస్సు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను బస్సులో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదే విధంగా కేంద్ర స్థాయి విద్యా విధానాలను పాటిస్తామని చెప్పి అడ్డగోలుగా బస్ ఫీజులు మరియు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ విద్యా విధానంలో విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలను పాటించకుండా వారికి పేరెంట్స్ కమిటీ నిర్వహిస్తలేరని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులను వివిధ రకాలుగా ఎక్స్ బ్యాచ్, ఏ బ్యాచ్ అని విభజించి వారిని ర్యాంకుల కోసం విద్యాసంస్థల పేరుకోసం విద్యార్థులను వొత్తిడి చేస్తూ మానసికంగా హింసిస్తున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించినా పట్టించుకోవడం లేదని అన్నారు. కొన్ని విద్యాసంస్థలు ఇటువంటి విధానాలు ఇదేవిధంగా కొనసాగితే ప్రైవేటు విద్యాసంస్థల విధివిధానాలపై పోరాటానికి వెనుకాడమని హెచ్చరించారు.

## మాజి తాజా కౌన్సిలర్ ను సన్మానించిన పాస్టర్..



**జమ్మికుంట, జనవరి 31( మన వార్త ప్రతినిధి):** పదవ వార్డు మాజీ తాజా కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య ను పాస్టర్ జాషువా ఘనంగా సన్మానించారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో గల చర్చిలో శుక్రవారం పాస్టర్ జాషువా పదవ వార్డు కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పొనగంటి విజయలక్ష్మి మల్లయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాషువా మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో కౌన్సిలర్ గా విజయలక్ష్మి వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. మా చర్చ్ సమస్యలు ఎప్పుడు దృష్టి తీసుకెళ్లిన వెంటనే పరిష్కారం చేసేవారని అన్నారు. ఎప్పుడు పొనగంటి విజయలక్ష్మి మల్లయ్యలు సమాజ సేవలో ఉండాలని మునుముందు మంచి అవకాశాలు రావాలని ప్రార్థించినట్లు జాషువా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో వాసవి వనిత క్లబ్ సభ్యులు..



**జమ్మికుంట, జనవరి 31( మన వార్త ప్రతినిధి):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో భక్తులు అమ్మవారికి చీర,గాజులు, పసుపు,కుంకుమ భక్తి శ్రద్ధలతో సమర్పించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో అభిషేకం హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో వాసవి వనిత క్లబ్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## వాసవి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, జనవరి 31( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట వాసవి మాత దేవాలయంలో హెూమం, కుంకుమ పూజలు, అభిషేకము, పారాయణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవలో భాగంగా తొమ్మిది మందికి నిత్యావసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు అయితు రమేష్, ప్రధానకార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రెనుకుంట రాజు, ఐపిసి తంగేళ్లపల్లి రాజ భాస్కర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.